# రెండేళ్లలో ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి

**పలాస-నవభూమి** : 'ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. వచ్చే ఏడాదికి ఒక ఎంఎల్‌డీ నీరు రైతులకు అందిస్తాం. రానున్న 70 రోజుల్లో ఏడు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పని జరగాలి.' అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. శనివారం సాయంత్రం రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ రిజర్వాయర్ ప్రధాన గట్టుపై రైతులు, నిర్వాసితులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వంశధార ఎస్ఈ పివి.తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేసే విధంగా ప్రజలు సహకారం అందించాలని కోరారు. పనులకు ఇబ్బందులు కలిగించకుండా ఉంటే అనుకున్న టార్గెట్‌కు చేరుకోగలమని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు సమస్యలు ఉన్నట్టు గుర్తించామని, మొత్తం 14 ఎకరాల భూమికి పరిహారం విషయం, ఆర్ అండ్‌ఆర్ కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై 15 రోజుల్లో పరిష్కారం చూపాలని ఆదేశించారు. 2008లో రిజర్వాయర్ పనులకు శంకుస్థాపన చేసిన తరువాత వచ్చిన టీడీపీయేతర ప్రభుత్వాలు వాటిని పట్టించుకోలేదన్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శ్యామసుందరశివాజి ఎంతో పట్టుదలతో ప్రభుత్వంపై పోరాడి రూ.500 కోట్లు మంజూరు చేయించారని, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. దీనిపై కనీసం ఒక్కసారి కూడా మాట్లాడే సందర్భాలు లేవని గుర్తు చేశారు. తాము కేవలం 8 నెలల్లో మొదటి విడతగా రూ.30కోట్లు, రెండు విడతగా రూ.80 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వంశధార రిజర్వాయరు పనులు జూన్ నాటికి పూర్తి చేసేందుకు సంకల్పించామన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ధర్మాజీగూడెం శ్రీ సాయి ప్రతిభ కళాశాలల విజయ ప్రభంజనం

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :శ్రీ సాయి ప్రతిభ కాలేజీ విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో నూరు శాతం విజయ సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు.ఏలూరు జిల్లా , లింగపాలెం మండలం ధర్మాజీగూడెం లో శ్రీ సాయి జూనియర్ కళాశాల మరియు శ్రీ ప్రతిభ కళాశాల లో, శనివారం నాడు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించారు , దీనిలో భాగంగా ద్వితీయ సంవత్సరం లో అన్నవరపు సునీత 1000 మార్కులకు గాను 978 మార్కులు ప్రథమ సంవత్సరం లో వేల్పుల జాహ్నవి 470 మార్కులకు గాను 457 మార్కులు మరియు ఇంటర్ ప్రథమ సంవత్సరం 74 శాతం ఉత్తీర్ణత సాధించగా , ద్వితీయ సంవత్సరం 78 శాతం ఉత్తీర్ణత సాధించారు , ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని , విధ్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కోసూరి నరసింహారావు , డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి , ప్రిన్సిపాల్ దల్లి రత్నారావు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. ధర్మాజీగూడెం తో పాటు శివారు గ్రామాల్లో శ్రీ సాయి ప్రతిభ కాలేజీలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను పెరిగిన టెక్నాలజీ అనుగుణంగా అందిస్తూ విద్యార్థులను సక్రమమైన మార్గంలో క్రమశిక్షణతో అత్యుత్తమ బోధన పద్ధతులు ద్వారా శిక్షణ ఇస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని విద్యా సంస్థల చైర్మన్ కోసూరి కుసుమకుమారి తెలిపారు.

## వేగవరం, మసీదుపాడు పరిధిలోని గ్రేస్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా మట్ల ఆదివారం

**దెందులూరు ఏప్రియల్ 13 నవభూమి** :ప్రతి ఒక్కరూ పొరుగు సొమ్మును. లేదా మరి ఏదైనా వారిది ఆశించకుండా మంచి మనసు కలిగి ఆధ్యాత్మిక చింతన కలిగి దయ,సేవా గుణం, దేవుని యందు భయభక్తులు కలిగి మంచి మార్గంలో యేసు క్రీస్తుకి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని వేగవరం మసీదుపాడు గ్రామాల మధ్యలో ఉన్న గ్రేస్ బాప్టిస్ట్ చర్చి దైవజనులు సీనియర్ పాస్టర్ ఎం జ్ఞానరత్నం, యువ పాస్టర్ రాజేష్ లు అన్నారు. ఆదివారం గ్రేస్ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో మట్ల ఆదివారం సందర్భంగా సంఘస్తులు క్రైస్తవులు ఆధ్వర్యంలో మట్ల ఆదివారం సందర్భంగా యేసుక్రీస్తుకు స్వాగతం పలుకుతూ మట్లతో ఏసుక్రీస్తులకు స్వాగతం పలుకుతూ ఊరేగింపు నిర్వహించారు. తొలుత క్రైస్తవులు ఈత చెట్టు మాట్లలతో చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గోపన్నపాలెం సెంటర్ వేగవరం మసీదుపాడు కొత్తపల్లి సెంటర్ల మీదగా ఏసుక్రీస్తుకు జయము జయము స్వాగతం యేసయ్య అంటూ మట్ల ఆదివారం సందర్భంగా క్రైస్తవులు పెద్ద ఎత్తున పురవీధుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఏసుక్రీస్తు నామాన్ని స్మరిస్తూ కీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు మోషే, హజరేయ, సువ్వా మరియదాసు. సంఘస్తులు గోపన్న పాలెం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంప్రదాయం కుటుంబ వ్యవస్థ తెలుగు వారి గొప్పతనం సంప్రదాయం

### సంప్రదాయ వేడుకల్లో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని, మాజీ ఎంపీ మాగంటి బాబు. శాసనసభ్యులు బడేటి చంటి,సొంతంగా రోషన్ బాబు పలువురు ఎమ్మెల్యేలు ప్రముఖులు

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :కుటుంబ వ్యవస్థ మరింత బలోపేతం అవ్వాల్సిన అవసరం ఉందని సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ మంత్రి మాజీ ఎంపీ మాగంటి బాబు, పలువురు ప్రముఖులు అన్నారు. దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామానికి చెందిన గంగన్నగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్నమనేని రాజా ఆధ్వర్యంలో గంగన్నగూడెం గ్రామంలోని ప్రముఖ కళ్యాణ మండపమైన జయసాయికృష్ణ గార్డెన్స్ లో జరిగిన చి!! అబ్బూరి-వెన్నమనేని ఆధ్వర్యంలో నిర్వహించిన అబ్బూరి మోక్షిత నూతన వస్త్ర బహుకరణ వేడుక కార్యక్రమం లో పాల్గొని చిరంజీవి మోక్షితను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఏలూరు, ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎంపీ మాగంటి బాబు మరియు దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం, చింతలపూడి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'మదర్ థెరిస్సా సేవా స్ఫూర్తిని మనమంతా కొనసాగించటమే వారికి చెల్లించే ఘన నివాళి'

◆ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి..

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :దెందులూరు మండలం మసీదుపాడు గ్రామంలోని మదర్ తెరిసా విగ్రహ ఎనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సాటి మనిషికి సేవ చేయడమే జీవిత లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు సేవా జీవితం గడిపిన మదర్ తెరిసా సేవాస్ఫూర్తిని ప్రజలంతా ఆచరణలో ముందుకు కొనసాగించాలని, అదే మనమంతా వారికి చెల్లించే ఘన నివాళి అవుతుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం మసీదుపాడు గ్రామంలోని శ్రీ మదర్ తెరిసా విగ్రహ ఎనిమిదో వార్షికోత్సవ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుపాడు గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్‌కి స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక మదర్ తెరిసా విగ్రహానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. మసీదుపాడు గ్రామస్తులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, చిన్నారులకు స్వయంగా కేకులను అందించడంతోపాటు, కార్యక్రమంలో భాగంగా జరిగిన భోజన కార్యక్రమాల్లో సైతం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు స్వయంగా పాల్గొని గ్రామస్తులకు భోజనాలను వడ్డించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "తన జీవితమంతా కూడా ఇతరులకు సేవ చేయడానికి మదర్ తెరిసా వెచ్చించారని, వారి సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర సమయాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సాటివారికి సేవలు అందించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని, మసీదుపాడు గ్రామస్తులకు కూడా వారి సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి నియోజకవర్గ వ్యక్తిగా, ఒక ప్రజా ప్రతినిధిగా తన వంతు సేవలు మసీదుపాడు గ్రామానికి ఎల్లప్పుడూ కొనసాగిస్తానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి శోభన్ బాబు (నాని) సీనియర్ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు (ఐ. వై.ఆర్) , గారపాటి కొండయ్య చౌదరి.గ్రామ పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు.మారాగాని సత్యనారాయణ. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చమ్మలమూడి రాము.బోర్రా రాము.బజారు గణేష్.సహా పలువురు కూటమి నాయకులు మసీదుపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

◆ అనంతలు కదం తొక్కిన ముస్లింలు ప్రజా సంఘాలు మానవతా వాదులు మానవ హక్కుల సంఘం నాయకులు

◆ అనంతపురంలో భారీ ర్యాలీ వేల సంఖ్యలో హాజరైన ప్రజలు

**అనంతపురం ఏప్రిల్ 13 నవభూమి**:కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ పూర్తిగా ఉపసంహరించుకోవాలని ఆదివారం అనంతపురం నగరంలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అత్యంత వైభవంగా కొనసాగింది. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు టవర్ క్లాక్ మీదుగా జన సందోహం మధ్య ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ముక్తకంఠంతో ప్రజలు ముస్లింలు మానవతావాదులు ప్రజాస్వామ్యవాదులు రాజ్యాంగ పరిరక్షకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. వారంతా ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ పూర్తిగా ఉపసంహరించుకోవాలని కొనియాడారు. తమ ఆస్తులను పరిరక్షించే బాధ్యతను ఇతరులపై చేయడం ఏమిటని ప్రశ్నించారు. నేడు జరిగిన ఈ ర్యాలీలో యునైటెడ్ జేఏసీ ఆధ్వర్యంలో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త కృషి ఉందని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. యునైటెడ్ జేఏసీ ఏర్పాటు అయిన తరువాత ఈనెల మూడవ తేదీ నుంచి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా ఈ చట్టం అమలు అయిన తర్వాత ఏర్పడే అనేక ఆటంకాలు ఇబ్బందుల గురించి వివరిస్తూ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగానే రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పే రోజు ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు. వారిని భూగర్భంలో కలిపే రోజులు దగ్గర పడ్డాయని వారికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముస్లిం సమాజంపై ప్రజాస్వామ్యవాదులపై అనేక ఇబ్బందులకు గురి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లింల హక్కులను కాలరాసే హక్కును ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఎవరు అందించారని వారు ప్రశ్నించారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ముస్లింల వద్ద ఉన్న లక్షల ఎకరాలను కాజేసే ప్రయత్నంలోనే వక్ఫ్ చట్టాన్ని తీసుకువచ్చి వారి భూములపై వీరు పెత్తనం చెలాయించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వారి కుట్రలను తిప్పి కొట్టేందుకు నిదర్శనమే అనంతపురంలో నేడు నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగిందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు అశేష జన సందోహం మధ్య ర్యాలీ కొనసాగిందని వారు స్పష్టం చేశారు. అనంతరం సప్తగిరి సర్కిల్ లో ఈ చట్టం ద్వారా ఏర్పడే అనేక ఇబ్బందుల గురించి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు చర్యలలో భాగంగానే ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో త్రిపుల్ తలాక్, హిజాబ్, వారు తినే ఆహారం నుంచి ధరించే బట్టల వరకు కూడా వారి మత సాంప్రదాయాలను భంగం కలిగించే విధంగా వ్యవహరించడం కూటమి ప్రభుత్వం చేస్తున్న అనేక ప్రధాన తప్పిదామని దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు కూడా భాగస్వామ్యం అయినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ జేఏసీ కన్వీనర్ జాఫర్, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, ఏకేఎస్ ఫయాజ్, నదీమ్, కాగజ్ ఘర్ రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వేముల నదీమ్, నూర్ మొహమ్మద్, ఖాజా, గోల్డ్ భాష, తాజుద్దీన్, ఐఎంఎం భాష, జాకీర్ హుస్సేన్, అల్లిపీరా, ఖాజా గుల్జర్ పెట్, సైఫుల్ల బేగ్, రహంతుల్లా, ఇషాక్, యాసీర్, ఇంగ్లీష్ ఛానల్ జాకీర్, జక్రియా, జావీద్, షమీ, అలీ, మసూద్, నియాజ్ అహమ్మద్, ఉమర్ టిప్పు, సుల్తాన్, సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ నల్లప్ప, తబ్లిక్ జమాత్, సున్ని జమాత్, సిపిఐ జగదీష్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల నాయకులు, సాకే హరి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, అబుల్ తనీషా, హారూన్ రషీద్, సూఫీ ఖాజా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొరాయించిన బ్యాంకు సర్వర్లు

**నరసాపురం-నవభూమి:**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో శనివా రం మధ్యాహ్నం మూడు గంటలపాటు డిజి టల్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోవడంతో ప్రజ లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బ్యాంకు సర్వర్లు పనిచేయకపోవడంతో ఫోన్ పే, గూగుల్ పే, ఇతర యూపీఐ లావాదేవీలన్నీ స్తంభించాయి. ఈ విషయం తెలియక బయటకు వెళ్లిన వినియోగదారులు నానా కష్టాలు పడ్డారు. ఆటో, కార్లకు కిరాయిలు ఇద్దామంటే పర్సు లేదు. మందులు కొందామంటే డబ్బులు లేవు. హోటల్‌లో తిని బిల్లు ఇద్దామన్న ఇదే పరిస్థితి. దీంతో కొంత మంది తెలిసిన వారి దగ్గర అప్పులు తెచ్చి బిల్లులు కట్టారు. మరికొందరు సాయంత్రం ఇస్తామని చెప్పి బయటపడ్డారు. మరికొందరు కొన్న వస్తువులు అక్కడ వదిలి ఇంటికొచ్చి డబ్బులు తీసుకుని వెళ్లి సరుకులు తెచ్చుకున్నారు. గతంలో ఇలాంటి అనుభవాలను చాలాసార్లు చూశారు. అయితే ఈ సారి ఎక్కువ గంటలపాటు నిలిచిపోవడం, అది కూడా ఉదయం సమయాల్లో పని చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్ని చూశారు.యూపీఏ లావాదేవీలకు అలవాటు పడిన తర్వాత చాలా మంది చిన్న చిన్న పేమెంట్లకు యూపీఏ, ఫోన్‌పే ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా సగటున రోజుకు రూ.100 నుంచి రూ.లక్ష వరకు లావా దేవీలు యూపీఏ ద్వారానే చేస్తున్నారు. చిల్లర సమస్య లేకపోవడం, చెల్లించినట్లు రికార్డుపరంగా ఉండటంతో చాలా మంది వీటికి అలవాటుపడ్డారు. అత్యధిక లావా దేవీలు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం ఆరు నుంచి తొమ్మిది గంటల వరకే ఉంటాయి. ఈ సమ యాల్లోనే ఎక్కువగా సర్వర్లు మొరాయిస్తు న్నాయి. అయితే ఈసారి బ్యాంకింగ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ప్రధాన సర్వర్ల వద్దే సమస్య తలెత్త డంతో అన్ని బ్యాంకుల యూపీఏలు పని చేయలేదు. దీంతో ఎండల్లో నానా ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## తిమ్మన్నగూడెంలో శ్రీకృష్ణుడికి పంచామృతాలతో అభిషేకం

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :మండలంలోని చల్ల చింతలపూడి శివారు తిమ్మన్నగూడెం గ్రామంలో ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహానికి తిమ్మన్న గూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు. మరియు గ్రామస్తులు భక్తుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పాలాభిషేకం నేయితో ఆభిషేకం పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ నర్రావుల సత్యనారాయణ. చిన్నారులు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసిపి నేత బట్రాజు సాయి చందు వివాహ వేడుకలు

### పాల్గొన్న పలువురు వైసిపి రాష్ట్ర నాయకులు

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :రెండు మనసుల్ని రెండు కుటుంబాల్ని ఒకటి చేసేదే వివాహమని వివాహం కుటుంబ వ్యవస్థ బలపడాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనేత. జిల్లా కార్యదర్శి, పోతునూరు గ్రామ ప్రముఖులు డివిఆర్కే చౌదరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని బాబు అన్నారు.దెందులూరు మండలం పోతునూరు గ్రామం లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్రాజు సాయి చందు వివాహం సందర్భంగా వివాహ రిసెప్షన్‌కి హాజరయ్యి వధూవరులను ఆశీర్వదించిన ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని . రాష్ట్ర నాయకులు డివిఆర్ కే చౌదరి, పోతునూరు గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ నాని, ఎంపీటీసీ బట్రాజు సత్యనారాయణ, పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా పెదపాడులో మట్ల ఆదివారం వేడుకలు

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు నందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో సేవాగుణం,దయాగుణం కలిగి అందరి మేలు కోరుతూ తోటి వారికి సహాయ పడుతూ జీవనం సాగించాలని పెదపాడు ప్యారిస్ గురువులు సి ఎస్ ఐ చర్చి పాస్టర్ రెవరెండ్ సాల్మన్ అన్నారు. ఆదివారం మట్ల ఆదివారం సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు మండలం పాత పెదపాడు సత్యవోలు. గుడిపాడు ,వడ్డిగూడెం ,పాతముప్పరు కొత్త ముప్పర్రు వీరమ్మ కుంట. వెంకటాపురం నాయుడు గూడెం తదితరు గ్రామాల్లో మట్ల ఆదివారం సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెదపాడు మండల వ్యాప్తంగా అన్ని చర్చి లలో మట్టల ఆదివారం ను ఘనంగా నిర్వహించారు.గ్రామ పుర వీధులలో హోసన్నా జయము,హోసన్నా జయము అంటూ కీర్తనలు పాడుతూ మట్టలతో గ్రామ ప్రదక్షణ చేసారు. పునుకోలు సి ఎస్ ఐ చర్చి లో నాయుడుగూడెం ప్యారిస్ గురువులు రెవరెండ్ పాస్టర్ సాల్మన్ మట్టల ఆదివారం వాక్య సందేశం అందించారు. పెదపాడు గ్రామానికి చెందిన ప్రముఖ దైవజనులు పాస్టర్ పొలిమెట్ల బాబురావు ఆధ్వర్యం లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ మట్ల ఆదివారంలో క్రైస్తవులు సంగస్తులు సంఘ పెద్దలు పెద్ద ఎత్తున.

## 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ కుల వివక్ష ఉందా...?

### ఓ నా భారతదేశమా దళితులకు ఇంకా స్వాతంత్రం రాలేదా?

### తాగిన మైకంలో దళిత వాడలో కులాయిలు ధ్వంసం చేసిన అగ్రవర్ణాలు

**పెద్దకడబూరు ఏప్రిల్ 13 (నవభూమి)** :పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో శనివారం రాత్రి మెరవణిలో అగ్రకులాలకు చెందిన కొందరు వ్యక్తులు తాగిన మైకంలో ఎస్సీ కాలనీలో ఉన్న పబ్లిక్ కులాయిలను ధ్వంసం చేశారని కాలనీవాసులు ఆదివారం పత్రిక విలేకరులకు తెలిపారు.దీంతో తాగునీరు వృథా అవుతోందనీ అలాగే పక్క కాలనీకి చెందిన యువకులే మద్యం మత్తులో కులాయిలను ధ్వంసం చేశారని,దీనిపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశామని ఎస్సీ కాలనీవాసులు తెలిపారు.75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో దళితులపై దాడులా ఎందుకు ఇంత కుల వివక్ష వారికి స్వతంత్రంగా బ్రతికే హక్కు లేదా ఓ నా భారత దేశమా దేశంలో దళితులకు స్వాతంత్రంగా బతికే హక్కు లేదా కేవలం ఓట్ల కోసం దళితులు కావాలా వారి సమస్యలు పట్టించుకోరా అని దళిత ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.ఈ విషయంలో రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
సోమవారం
14,ఏప్రిల్ 2025

# భూమనపై టీటీడీ బోర్డ్ చైర్మన్ సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి-నవభూమి:** తిరుపతి గోశాలలో వందలాది గోవులు మరణించాయంటూ ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు. ఆదివారం తిరుపతిలో బీఆర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. హిందూ వ్యతిరేక అయిన భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయడం దురదృష్టకరమన్నారు. ఆయన హిందువే కాదు.. ఆయనవన్నీ వేషాలేనంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మండిపడ్డారు. ఆయన.. తన పిల్లలకు ఏ సంప్రదాయంలో వివాహం చేశాడో అందరికీ తెలుసునన్నారు. ఐదారు నెలల తమ పాలనలో టీటీడీలో గతంలో ఏమేమి జరిగిందో చూశామని చెప్పారు. అన్నింటిలోనూ భూమన కరుణా కర్ రెడ్డి కమిషన్లు దండుకొన్నారన్నారు. ఆయన ఈ పదవి నుంచి దిగి పోతూ.. రూ.1600 కోట్ల ఇంజనీరింగ్ వర్క్‌కు ఆర్డర్ ఇచ్చారని ఈ సందర్భంగా బీఆర్ నాయుడు వివరించారు. ఈ వర్క్ పొందిన వారి నుంచి కరుణాకర్ రెడ్డి 8 నుంచి 10 శాతం మేర కమిషన్ తీసుకున్నాడని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయలేదు.. కమీషన్ల చైర్మన్‌గా పని చేశాడని వ్యంగ్యంగా పేర్కొన్నారు. కమీషన్ లేకుండా ఆయన ఏ పని చేయలేదని కుండు బద్దలు కొట్టారు. ప్రతి దాంట్లో కమీషన్ తీసుకున్న వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి అని.. అలాంటి వ్యక్తి భూమిపైనే పుట్టకూడదని ఆ దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామిని తాను ప్రార్థిస్తున్నానని చెప్పారు. దేవుడు సొమ్ము తిన్నవాడు.. ఇంత వరకు బతికి బట్టకట్టలేదన్నారు. దేనికైనా టైం రావాలని.. భగవంతుడు కచ్చితంగా శిక్షిస్తాడని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి భయం, భక్తి రెండూ లేవన్నారు.

## అమ్మ పాలెంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :ఏలూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు దెందులూరు మండలం అమ్మపాలెం గ్రామంలోని పాఠశాల నందు జరిగిన ఉచిత వైద్య శిబిరంను లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్బులు ద్వారా పేద ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందిస్తున్నామన్నారు. పూర్వపు జిల్లా గవర్నర్,ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పి. విజయభాస్కరరెడి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం %డ% ప్రముఖ హార్ట్ వైద్య నిపుణులు డాక్టర్ ఏ.ప్రసన్నకుమార్ నేతృత్వంలో ఉచిత గుండె వైద్య శిబిరం ను నిర్వహించడం జరిగింది. 140 మందికి వైద్య సేవలు అందించడమైనది. 32 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు అవసరమని త్వరలో చేయటం జరుగుతుంది. గుండె, ఊపిరితిత్తులు,షుగరు రోగులకు తగిన వైద్య పరీక్షలు,సలహాలు, ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం.చలపతిరావు, పూర్వపు జిల్లా గవర్నర్ వేమా కోటేశ్వరరావు,లయన్స్ జిల్లా నాయకులు ఎం.శ్రీహరి, ఎల్. వెంకటేశ్వరరావు,వి.విష్ణుకుమార్, రీజియన్ చైర్మన్ వి.రత్నకుమార్, క్లబ్ కార్యదర్శి కె.బాలకృష్ణ, సభ్యులు జె.రాఘవకే.ప్రసాద్, సిహెచ్ పవన్ కుమార్,కె. ప్రసాదబాబు,పి.సుబ్రహ్మణ్యం,ఎస్. పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి సూర్య మోటార్స్ అదినేత చామర్తి కృష్ణారావు ఆర్థిక సహకారం అందించారు.

## ఇంటర్మీడియట్లో ప్రతిభను కనపరిచిన విద్యార్థి

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 13 (నవభూమి న్యూస్):** 2004 -2025 విద్య సంవత్సరం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎమ్మిగనూరు మండలం కందనాతి గ్రామానికి చెందిన బిగ్ టీవీ విలేకర్ చాకలి నాగరాజు కుమారుడు ప్రవీణ్ కుమార్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సీనియర్ బైపిసి గ్రూపులో 1000 మార్కులకు 982 మార్కులు సాధించాడు. కందనాతి గ్రామ విద్యార్థి చాకలి శంకరన్న మనవడు ప్రవీణ్ కుమార్ ద్వితీయ ఇంటర్మీడియట్ లో ఏపీఆర్జే బాలుర అన్నమయ్య జిల్లా,కేవి పల్లె మండలం గ్యారంపల్లి కాలేజీ బైపీసీ గ్రూప్1000 /982 మార్కులు సాధించాడు, కళాశాలలో మూడో స్థానం నిలిచాడు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థి ప్రవీణ్ కుమార్‌ను గ్రామస్తులు, పాత్రికేయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె

**అనంత పురం ఏప్రిల్ 13 నవభూమి** :నల్లమాడ మండలం తోలేటి వారి పల్లి లో మృతి చెందిన టిడిపి మహిళా కార్యకర్త శివమ్మ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. శివమ్మ మృతి చెందారనే సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె ఆదివారం ఆ గ్రామానికి వెళ్ళి మృతురాలి శివమ్మా కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భౌతికకాయానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రితోపాటు నల్లమడ మండల టిడిపి నాయకులు,కూటమి పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :ఆంధ్రప్రదేశ్ లోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం జరిగిన 5 వ తరగతి ప్రవేశ పరీక్షకు 143 మంది దరఖాస్తు చేసుకోగా 115 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష కు 259 మంది దరఖాస్తు చేసుకోగా 198 మంది హాజరయ్యారు. పరీక్షల అనంతరం, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి చేతుల మీదుగా 5వ తరగతి విద్యార్థులకు పులిహోర పాకెట్స్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.

# నాయనిపల్లిలో భూ కబ్జాదారులు

**◆ సుమారు 200 ఎకరాలు 10 కోట్ల విలువైన భూములను మింగినసిన ◆ బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి తమ్ముడు సత్యనారాయణ రెడ్డి ◆ స్థానికేతరులు అయిన కలసపాడు మండలం చెన్నుపల్లె ఆర్మీ వ్యక్తుల పేర్లు మీద పట్టాలు**

**కాశినాయన-నవభూమి:** ఆయన ఓ ప్రజా ప్రతినిధి , భూ బకాసురుడు , కబ్జాల వీరుడుగా ప్రసిద్ధి ఆయన సోదరుడు ప్రభుత్వంలో కీలక నేతగా అవడంతో ఆగడాలకు అడ్డు అదుపు లేదు. ! ప్రభుత్వ భూములు , కొండ పోరంబోకు భూములు , ఈనాం భూములు , లే కాకుండా వివాదాస్పద భూములు కనిపిస్తే చాలు , పరిష్కారం చూపిస్తాను అని నమ్మించి యాజమాన్యులకు బెదిరిస్తారు చివరికి చౌక ధరలకు భూమిని చేజెక్కించుకుంటారు. అక్రమాలను అధికారులు అడ్డుకుంటే రాజకీయ బలంతో బదిలీ చేయిస్తారు. అప్పనంగా భూములు కొల్లగొట్టి రికార్డులు తారుమారు చేయడానికి అయ్యగారి ఎజెండా !ఆ నేత భూముల మేతలో ఆరితేరారు , వేతికి మరి వివాదాస్పద భూముల్ని గుర్తించి సొంతం చేసుకుంటారు. కబ్జాలో మునిగి తేలారు , ఆయనో ఎవరో కాదు మన అందరికీ సుపరిచితుడు మన బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్సీ గోవిందా రెడ్డి , సొంత తమ్ముడు " సత్యనారాయణ రెడ్డి " గతంలో వారు తమ వ్యాపారి రీత్యంగా తెలంగాణలో కరీంనగర్ లో కుటుంబ సమేతంగా ఉండేవారు. ఎప్పుడైతే వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి పోరుమామిళ్లలో మకాం వేసి కార్యకలాపాలు మొదలు పెట్టారు. తన సొంత పెదనాన్న కుమారుడు పెద్ద సత్య నారాయణ రెడ్డి కరీంనగర్ లో అప్పులు పాలయ్యారు. అని అతనిని సొంత గ్రామము వరికుంట్ల లో ఉంచి అతని కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు లతో సహా మొత్తం మన రాష్ట్రంలోకి మార్చుకొని ఆఘా మేఘాలుగా ఆయన కుమారునికి గోవింద రెడ్డి కి ఫీల్డ్ అసిస్టెంట్ అప్పగించారు. గత అయిదు ఏళ్ళు వైయస్సార్ ప్రభుత్వ ను అడ్డుపెట్టుకొని వందలాది ఎకరాలు కొల్ల గొట్టారు. అసలే అధికారి పార్టీ కావడంతో సోదరుడు జిల్లా స్థాయిలో కీలక పదవిలో ఉండడంతో ఇక అడ్డు మనకు ఏముందన్న ట్లుగా అక్రమాలతో పెట్రోగిపోయారు. అనతి కాలంలోనే కోట్లకు పడగెత్తారు. కాశినాయన మండలంకు చెందిన వైయస్సార్ ప్రజా ప్రతినిధిగా భూదందాలకు అసలు సిసలైన చిరునామాగా మారరు.: గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయంలో నాయనిపల్లి రెవిన్యూ గ్రామములో సర్వే నెంబరు 128 , 129 - 1, 130 లలో సుమారు 100 ఎకరాలు , 5 కోట్ల విలువ చేసే కొండ పోరంబోకు భూములను అక్రమంగా ఆక్రమించుకొని ముల్ల కంచే ఏర్పాటు చేసుకొని అరటి , పంటలు సాగుచేస్తున్నారు. దేవసాని సత్య నారాయణ రెడ్డి , అతని పెదనాన్న కుమారుడు పెద్ద సత్యం రెడ్డి ఆక్రమించుకున్నట్లు సమాచారము. వీరితో పాటు వీరి అనుచరులు కూడా మరో 100 ఎకరాలు కొండ పోరంబోకు , ప్రభుత్వ భూములు ఈనామం భూములను ఆక్రమించుకొని సాగుచేస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.: వివాదాస్పద భూములు గుర్తించడానికి ప్రత్యేక టీం ఏర్పాటు చేసుకున్నారు: మండలంలో వివాదాస్పద భూములు భూములు గుర్తించడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వివాదాన్ని పరిష్కరించే ముసుగులో ఇరు పక్షాలను పిలిపించి ఆ భూముల్ని అతి తక్కువ ధరకు దక్కించుకుంటారు. ఇరుపక్షాల్లో ఎవరైనా దానికి అంగీకరించకపోతే వివాదాన్ని మరింత జటిలం చేసి ముప్పితిప్పలు పెడతారు. భూ ఆక్రమణలకు పాల్పడటం వివాదాస్పద భూములు తక్కువ ధరకు కొనుగోలు చేసి వారి రికార్డులు తారుమారు చేయడంలో ఆరితేరారు.

రెవెన్యూ యంత్రాంగం మొత్తాన్ని పూర్తిగా తన అధీనంలో పెట్టుకొని భూదందాలు నడిపించేవారు. తన అక్రమాలకు సహకరించకపోతే అధికారులను బదిలీ చేయించేవారు. గతంలో వైయస్సార్ ప్రభుత్వ హయాంలో మండలంలో రెగ్యులర్ తాహసిల్దారు లేకపోవడంతో తన అనుకూలమైన తమకు నమ్ముకస్తుడైన డిప్యూటి తాహసిల్దారును రెగ్యులర్ తాగాసిల్దార్ గా నియమించుకుని తొలుత భూ రికార్డులో తారుమారు చేయించి , వేరే వ్యక్తుల పేరిట హక్కులు కల్పించి తరువాత వీరి పేరిట మార్చుకున్నట్లు సమాచారం: బినామీ ఆర్మీ పేర్ల పేరిట పట్టాలు :బినామీ పేర్లతో తమకు అనుకూలమైన సానుభూతిపరులైన వారి పేరిట పట్టాలు సృష్టించారు . కలసపాడు మండలంలోని చెనుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు పేర్లు పెట్టుకొని కాశినాయన మండలం నాయనపల్లి రెవెన్యూ గ్రామంలో సుమారు 30 ఎకరాలు వరకు పట్టాలు చేయించినట్లు విశ్వశనీయ సమాచారం. వీరికి కొత్త సర్వే నంబర్లు సృష్టించి కొందరికి "డి " పట్టాలు , మరికొందరికి అనువంశికం , కొనుగోలు పలు రకాలుగా తమ ప్రభుత్వము అధికారంలో ఉండటంతో అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు .

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కొండ పోరంబోకు ప్రభుత్వ భూములు , ప్రభుత్వ భూములు , ఈనాం భూములు ఆక్రమణ గురియైన వాటిని గుర్తించి ప్రభుత్వము స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 12వ స్థానం

**సీతానగరం-నవభూమి:** ఇంటర్ మొదటి, రెండో సంవత్సర ఫలితాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో 12వ స్థానంలో నిలిచింది. గతంలో కంటే ఈ సారి మెరుగైన ఫలితాలు సాధించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండో సంవత్సరంలో 15,512 మంది పరీక్షకు హాజరు కాగా 12,340(80 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 17,636 మంది హాజరు కాగా 11,526(65 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. మార్చి 1 నుంచి 15వ తేదీ వరకూ పరీక్షలు జరిగాయి. పరీక్షలు పూర్తి అయిన 25 రోజుల్లో ఫలితాలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. మోడల్ కాలేజీలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరంలో జనరల్ గ్రూపులో బాలురు 7937 మంది పరీక్ష రాయగా, 5187((65.35 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 9699 మంది రాయగా 6339 మంది(65.35) ఉత్తీర్ణ సా?ధించారు. ఒకేషనల్ గ్రూపుల నుంచి బాలురు 999 మంది పరీక్ష రాయగా 564 మంది(56.45) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 1280 మంది రాయగా 663 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ గ్రూపులో 6824 మంది పరీక్ష రాయగా 5430 మంది(79.57) ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 8688 మంది పరీక్షకు హాజరుకాగా 6910 మంది(79.53) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ గ్రూపులో బాలురు 1220 మంది పరీక్ష రాయగా 742 మంది(60.81) ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 1376 మంది రాయగా 837 మంది ఉత్తీర్ణత (60.82) సాధించారు. ఎంపీసీలో 990 మార్కులు సాధించిన జయేంద్రనాయుడు ఇంటర్ రెండో సంవత్సరంలో ఎంపీసీ గ్రూపు చదువుకున్న విజయనగరం గాజులురేగకు చెందిన బలగ జయేంద్రనాయుడు 990 మార్కులు సాధించారు. ఈయన శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో చదివారు. పదో తరగతి వరకూ నగరంలోనే సెయింట్ జోసఫ్ స్కూల్‌లో చదివారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 465 మార్కులు వచ్చాయి. రెండో సంవత్సరం కలిపి 990 మార్కులు రావడంతో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించాడు. జేఈఈ మెయిన్స్‌లోనూ ప్రతిభ చాటాడు. 99.849 పర్సంటైల్ వచ్చింది. సివిల్ సాధించడం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. జయేంద్ర నాయుడు తండ్రి గౌరి శంకర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నారు. తల్లి లక్ష్మి గృహిణి. ఇదిలా ఉంటే ఎంపీసీ గ్రూపులో జి.మోహన్ వంశీ 989 మార్కులు, జి.సాయిభరత్ 988 మార్కులు ఎంజీ హాసినికి 988 మార్కులు వచ్చాయి. బైపీసీలో పడాల లావణ్యశ్రీకి 989 మార్కులు, ఎం.ఈశ్వర్‌తేజకు 988 మార్కులు వచ్చాయి. భలా లలిత నెల్లిమర్ల సీకెఎం జూనియర్ కాలేజీలో చదివిన బర్ల లలిత బైపీసీ గ్రూపులో 989 మార్కులు సాధించారు. జియ్యమ్మవలస మండలం కన్నపుదొరవలస గ్రామానికి చెందిన లలిత పదో తరగతి వరకూ చినమేరంగి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి 504 మార్కులు సాధించారు. బంధువుల సూచన మేరకు నెల్లిమర్ల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరి హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నారు. మొదటి సంవత్సరంలో 435 మార్కులు సాధించారు. రెండో సంవత్సరంతో కలిపి 989 మార్కులు సాధించారు. తండ్రి సంగమేష్, తల్లి సుశీల. ఇద్దరూ వ్యవసాయ కూలీలు. నీట్‌లో మంచి ర్యాంకు సాధించాలని లక్ష్యంతో ఉన్నట్లు లలిత వెల్లడించారు. ప్రథమ సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లోనూ జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారు. విజయనగరానికి చెందిన సీహెచ్ భవాని ఎంపిసి గ్రూపులో 466 మార్కులు సాధించారు. వి.గీతా లావణ్యరెడ్డి 466, ఆర్.త్రినయనికి 465కు మార్కులు వచ్చాయి. వచ్చే నెల 12 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 12 నుంచి 20వ తేదీ వరకూ జరుగుతాయి. ఈనెల 13 నుంచి 22వ తేదీ వరకూ రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని బోర్డు ప్రకటించింది.

# ప్రయాణికుల మాటున సరుకుల రవాణా

**నరసన్నపేట-నవభూమి:** జిల్లాలో కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ నిబంధనలు పాటించడం లేదు. చాలా ట్రావెల్స్ స్టేజ్ క్యారీయర్ అనుమతులు తీసుకొని టిక్కెట్ సర్వీసులు చేస్తున్నాయి. ఇంకొన్ని ట్రావెల్స్ ప్యాసింజర్ల పేరిట సరుకులను రవాణా చేస్తున్నాయి. బస్సుల టాప్ మీద పరిమితికి మించి లగేజీ వేస్తున్నాయి. పన్ను చెల్లించకుండా చాలా సర్వీసులు తిరుగుతున్నాయి. ఒకే నెంబరు మీద రెండు బస్సులు నడుస్తున్నాయి. ఎటువంటి బిల్లులు లేకుండా బంగారం, జీడిపప్పు, ప్లంబింగ్, ప్లైవుడ్, స్టీల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, రంగులు తదితర వస్తువులకు ఎగుమితి, దిగుమతి చేస్తున్నాయి. టిక్కెట్ రేట్లు కూడా ఆర్టీసీ కంటే అధికంగా ఉంటున్నాయి. సాధారణ సర్వీసులకూ ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ దందాపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో నరసన్నపేట మండలం మడపాం వద్ద టాస్క్‌ఫోర్సు సిబ్బంది ప్రయాణికుల వాహనాలను తనిఖీ చేశారు. ఈ సోదాల్లో ఒడిశాకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. 2022 మార్చి 31న నరసన్నపేట, శ్రీకాకుళం నగరాలకు చెందిన కొంతమంది వ్యాపారులు అందజేసిన రూ.4.75 కోట్లు, కొంత బంగారం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం వీరవల్లి టోల్‌ప్లాజా వద్ద పోలీసులకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో పట్టుబడింది. అదే రోజు విజయవాడ నుంచి నరసన్నపేట వస్తున్న మరోక ట్రావెల్స్‌లో అక్రమంగా తరలిస్తున్న బంగారు ఆభరణాలను పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. - నాలుగేళ్ల కిందట నరసన్నపేటలోని పైడితల్లమ్మ ఆలయం వద్ద ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు రూ.కోటికిపైగా అందించే సమయంలో.. కోటబొమ్మాళి మండలానికి చెందిన ఒక ముఠా ఆ నగదును కాజేసింది. దీనిపై అప్పట్లో నరసన్నపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి, పలాస, పాతపట్నం, కొత్తూరు నుంచి వందలాది ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవి విజయవాడ, హైదరాబాద్, బెంగళూరు వరకు వెళ్తుంటాయి. అదే విధంగా ఇచ్ఛాపురం, కవిటి, మందస, పలాస, పాతపట్నం, హడ్డుబంగి తదితర ప్రాంతాల నుంచి విశాఖపట్నంకు నిత్యం పదుల సంఖ్యలో ట్రావెల్స్ స్టేజ్ క్యారీయర్‌తో రాకపోకలు సాగిస్తుంటాయి. భువనేశ్వర్ వరకు మరో ఏడు ట్రావెల్స్ వెళ్తుంటాయి. వీటిలో కొన్ని ట్రావెల్స్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయి. నిబంధనల మేరకు ట్రావెల్స్‌లో ప్యాసింజర్‌కు చెందిన లగేజీ మాత్రమే అనుమతించాలి. అలా కాకుండా టాప్ మీద పరిమితికి మించి లగేజీ వేస్తున్నారు. ఏసీ బస్సుల్లో ఇంజిన్‌కు సమీపంలో ఎటువంటి లగేజీ ఉంచరాదు. కానీ, ఎక్కువ ట్రావెల్స్‌లో కింద భాగంలో లగేజీ బాక్సులు ఉంటున్నాయి. ప్యాసింజర్లు ఏ స్టేజీ నుంచి ఎక్కడ వరకు ప్రయాణం చేస్తారో ముందుగానే సంబంధిత పత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఫోన్‌నెంబరు తప్పనిసరిగా తీసుకోవాలి.

## అంబేద్కర్ విగ్రహాల వద్ద గట్టి బందోబస్తు

**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహాల వద్ద ఏటువంటి సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని పెదపాడు ఎస్సై కట్ట శారద సతీష్ తెలిపారు. పెదపాడు మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలను పరిశీలించి అంబేద్కర్ జయంతి వేడుకల కమిటీ నిర్వాహకులకు జాగ్రత్తలు తెలియజేశారు ఏటువంటి గొడవలు జరగకుండా సంతోషంగా జయంతి వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. అంబేద్కర్ విగ్రహాల వద్ద సిబ్బందితో రాత్రి గస్తీ కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎస్ఐతోపాటు కానిస్టేబుల్స్ సూర్యనారాయణ,నరసింహ ఉన్నారు.

## టిటిడి గోశాలలో గోవుల మృతి అంటూ వైసిపి తప్పుడు ప్రచారం

**అగ్రహం వ్యక్తం చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**అనంతపురం-నవభూమి:** పవిత్రమైన టీటీడీ గోశాలలో ఆవులు చనిపోయాయని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు .ప్రజలు వదంతులను నమ్మొద్దని ఈ సందర్భంగా ఆమె ప్రెస్ నోట్ విడుదల చేశారు. గోశాలలో వంద గోవులు చనిపోయాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ప్రచారంలో వాస్తవం లేదని, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .దేవతలతో సమానంగా కొలిచే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడో చనిపోయిన ఆవుల ఫొటోతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని సూచించారు . టీటీడీలో సమూల ప్రక్షాళన జరగాలని, ఎన్నికల ముందు బాబు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే అనేక మార్పులు చేశారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై ముఖ్య మంత్రి ఎప్పటి కప్పుడు సమీక్ష చేస్తున్నారని అన్నారు. దర్శనాలు, వసతి, ఇతర సేవలపై భక్తుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## ఐదు రోజులు సోమాలమ్మ జాతర మహోత్సవాలు

**ఉప్పలగుప్తం (నవభూమి) :** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం శ్రీ సోమలమ్మ రాట ముహూర్తం ఆదివారం జరిగింది కమిటీ సభ్యులు మాట్లాడుతూ 02.05.2025 నుండి 06.05.2025 వరకు రెండో తారీకు కుంకుమ పూజలు అనంతరం మధ్యాహ్నం 11 గంటల నుండి కీర్తిశేషులు నాగులపల్లి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు పాపయ్య రాజు సహాయంతో అన్న సమరాధన నాలుగో తారీఖున చలివిడి పానకాల సేవ ఐదో తారీఖున జాతర ఆరో తారీఖున తీర్థం మరియు సాయంత్రం 10 గంటలకు జబర్దస్తీ టీం కామెడీ షో డి డాన్స్ మిమిక్రీ మరియు సంగీత ఫిబ్రవరి టీవీ సినీ ఆర్టిస్టులు చే జరుగుతున్నదని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పెద్దకడబూరు ఏపీ మోడల్ స్కూల్లో 91% ఉత్తీర్ణత

**కస్తూర్బా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో 69% ఉత్తీర్ణత**

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగన్న, కేజీబీవీ ఏవో రుక్సానా పర్వీన్ హర్షం వ్యక్తం**

**పెద్దకడబూరు ఏప్రిల్ 13 (నవభూమి) :** పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ఫలితాలలో ఫస్ట్ ఇయర్లో 77%,సెకండ్ ఇయర్లో 91% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రంగన్న శనివారం తెలిపారు. ఫస్ట్ ఇయర్లో 91 మంది పరీక్షలు రాయగా..70 మంది ఉత్తీర్ణులయినట్లు,ఇందులో మహాలక్ష్మి 461,లక్ష్మీదేవి 452 మార్కులతో టాపర్లుగా నిలువగా,సెకండ్ ఇయర్ 70 మందికి గాను 64 మంది ఉత్తీర్ణులయినట్లు,విశాలాక్షి 964 మార్కులతో టాపర్గా నిలిచారన్నారు. అలాగేకేజీబీవీలో ఫస్ట్ ఇంటర్లో 50 శాతం,సెకండ్ ఇంటర్లో 69 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ రుక్సానా పర్వీన్ తెలిపారు. ఫస్ట్ ఇంటర్లో 20 మంది పరీక్షలు రాయగా..10 మంది ఉత్తీర్ణులయినట్లు తెలిపారు. నాగలక్ష్మి 433,సౌమ్య 424 మార్కులతో టాపర్లుగా నిలువగా,సెకండ్ ఇంటర్లో 16 మందిలో 11 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఇందులో రాజేశ్వరి 888,భార్గవి 884 మార్కులతో టాపర్లుగా నిలిచారు. అని తెలిపారు ప్రిన్సిపాల్ రంగన్న ఏవో రుక్సానా పర్వీన్ హర్షం వ్యక్తం చేశ

# మహిళా మార్టుపై అభిప్రాయం కోరిన డీఆర్‌డీఏ పీడీ

**నరసన్నపేట-నవభూమి** నరసన్నపేట పట్టణంలోని మహిళా మార్టును నడుపుదామా.. లేదా మూసేద్దామా అని డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్ అడగడంతో వీవోఏలు (గ్రామసంఘాల ఆర్గనైజర్లు) ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. శనివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో నరసన్నపేట క్లస్టర్ పరిధిలోని వీవోఏలతో ఆయన సమావేశం నిర్వహించారు. గతంలో ఏర్పాటు చేసిన మహిళా మార్టును సక్రమంగా నిర్వహించగలమా ..లేదా మూసేద్దామా అని పీడీ ప్రశ్నించడంతో వీవోఏలు అయోమయానికి గురయ్యారు. గతనెల 21న 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన మాహిళా మార్టులో అనకొండలు అనే కథనంపై ఆయన స్పందించి విచారణ చేయాల్సింది పోయి.. మూసేద్దామా అని అనడంపై మహిళ సంఘాల సభ్యుల్లో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. 47 గ్రామ సమాఖ్య సంఘాలకు చెందిన 22,500 సభ్యులు ఒక్కొక్కరు రూ.110చొప్పున రూ.28 లక్షలు సేకరించి మార్టును ఏర్పాటు చేశారు. మొదట్లో సరుకుల అమ్మకాలు బాగా జరగడంతో రూ.3లక్షలు డిపాజిట్ చేశారు. అంతా బాగున్న సమయంలో కొందరు అనకొండలు ప్రవేశించి మార్టులో ఉన్న సరుకులను పక్కదారి పట్టించారు. ఈ వ్యవహారంపై డ్వాక్రా మహిళలకు తాము ఎలా సమాధానం చెప్పాలో తెలియడం లేదని పీడీ వద్ద వీవోఏలు వాపోయినట్లు సమాచారం.

అయితే మార్టులో జరిగిన వ్యవహారంపై సమగ్రంగా దర్యాప్తు నిర్వహించిన తరువాత, తమ అభిప్రాయం చెబుతామని పీడీ వద్ద వీవోఏలు కరఖండిగా చెప్పారు.

# ఇంటర్ ఫలితాలు మెరుగు

**మద్దిలపాలెం-నవభూమి** :ఇంటర్మీడియట్ పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాదితో పోల్చితే ఉత్తీర్ణతా శాతం ప్రథమ సంవత్సరంలో రెండు శాతం, ద్వితీయ సంవత్సరంలో మూడు శాతం పెరిగింది. ప్రథమ సంవత్సరం 40,098 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 31,866 మంది (79 శాతం), ద్వితీయ సంవత్సరం 36,479 మందికి 31,761 మంది (87 శాతం) ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రస్థాయిలో విశాఖ జిల్లా ప్రథమ సంవత్సరం ఫలితాల్లో నాలుగు, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆరో స్థానంలో నిలిచింది. గత ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో రాష్ట్రస్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిన జిల్లా ఈ ఏడాది సీనియర్ ఇంటర్‌కు వచ్చేసరికి రెండు స్థానాలు దిగజారింది. గత ఏడాది ప్రథమ సంవత్సరం పరీక్షలు 38,818 మంది రాయగా 30,050 (77 శాతం), ద్వితీయ సంవత్సరం 34,672 మందికి 29,258 మంది (84 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 2023లో మొదటి సంవత్సరంలో 63 శాతం, రెండో సంవత్సరంలో 70 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో మొత్తం 174 జూనియర్ కళాశాలలు (రెసిడెన్షియల్, హైస్కూలు ప్లస్, కేజీబీవీలు, ప్రైవేటు కళాశాలలు కలిపి) ఉన్నాయి. వాటిలో 147 ప్రైవేటు విద్యా సంస్థలు ఫలితాల సాధనలో ముందంజలో ఉన్నాయి. ప్రైవేటు కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 35,897 మంది పరీక్షలు రాయగా 28,778 మంది (80.16 శాతం), ద్వితీయ ఏడాది 32,267 మందికి 27,944 మంది (86.6 శాతం) ఉత్తీర్ణులయ్యారు. కాగా ఫలితాలకు సంబంధించి బాలురు, బాలికల వివరాలు విడుదలలో ఇంటర్ బోర్డు అధికారులు విఫలమయ్యారు.ఒకకేషనల్ ఫలితాలు ఒకేషనల్ గ్రూపు పరీక్షల్లో జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 17 కళాశాలల నుంచి 2,820 మంది పరీక్షలు రాయగా 2,086 మంది (74 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 69 శాతం, రెండో సంవత్సరం 79.25 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గత ఏడాది ప్రథమ సంవత్సరంలో 68 శాతం, రెండో సంవత్సరంలో 80 శాతం ఉత్తీర్ణత పొందారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఒకేషనల్ ఫలితాలు కాస్త అటుఇటుగా నమోదయ్యాయి.కార్పొరేట్ కళాశాలదే పైచేయిఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మార్కులపరంగా కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు ముందువరుసలో నిలిచారు. ఎంపీసీలో శ్రీచైతన్య విద్యార్థులు కూర్మదాసు శ్రీజ (కూర్మన్నపాలెం) 1000కి 992 మార్కులు, ఆకెళ్ల మేఘనాశర్మ 991 మార్కులు, శంబంగి మనస్విని 991, పి.మహేంద్ర 990 మార్కులు తెచ్చుకున్నారు. బైపీసీలో కె.జ్వలిత 990 మార్కులు సాధించింది. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో శ్రీచైతన్య, నారాయణ విద్యా సంస్థల విద్యార్థులు భోగి శ్రీకర్ 470కి 466, బి.భావనికృతి 466, కె.నైనిష 466 మార్కులు, బైపీసీలో కె.మేఘన, కె.మధురిమ, వెంకటసాయి శ్రీకర్, ఎం.ముస్కన్, ఎంవీ కీర్తన, పి.యామిని, ఎస్.దీపిక, ఎం.భార్గవి 435 మార్కులు సాధించారు.జిల్లాలో గత నాలుగేళ్లలో ఇంటర్ ఫలితాలు సంవత్సరం ప్రథమ ద్వితీయ ఏడాది2021-22 59% 65%,2022-23 63% 70%,2023-24 77% 84%,2024-25 79% 87%,ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలలు ఫెయిల్ రాష్ట్ర స్థాయిలో అట్టడుగున విశాఖ జిల్లా ప్రథమ సంవత్సరం 34.17 శాతం, ద్వితీయ సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణతతీరుమారని 'హైస్కూల్ ప్లస్' కొమ్మాది గిరిజన సంక్షేమ కళాశాలలో 98.73 శాతం ఉత్తీర్ణతకేజీబీవీల్లో 63.82 శాతం, బీసీ సంక్షేమ కళాశాలల్లో 88.04,సాంఘిక సంక్షేమ శాఖలో 70.96 శాతం పాస్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పేలవమైన పనితీరు కనబరచాయి. ప్రథమ సంవత్సరం 34.17 శాతం, ద్వితీయ సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణతతో విశాఖ జిల్లా రాష్ట్రంలో చివరి స్థానం (26)లో నిలిచింది. తొమ్మిది జనరల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ ఏడాది 1,539 మందికి 526 (34.17 శాతం), ద్వితీయ ఏడాది 1,260 మందికి 687 మంది (55 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ ఏడాదికి సంబంధించి వీఎస్ కృష్ణా జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత మరీ దారుణంగా ఉంది. ఆ కళాశాలలో 481 మందికి కేవలం 79 మంది (16.42 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మల్కాపురం కళాశాలలో 23 మందికి నలుగురు (17.39 శాతం), ఇస్లాంపేటలో 40 మందికి తొమ్మిది మంది (22.5 శాతం), పెందుర్తిలో 144కి 46 (32 శాతం), మధురవాడలో 116 మందికి 33 మంది (28.45 శాతం), భీమిలిలో 139 మందికి 47 మంది (33.8 శాతం), అగనంపూడిలో 129 మందికి 56 మంది (43.41 శాతం), ఆనందపురంలో 12 మందికి ఆరుగురు (50 శాతం), నగరంలోని మహిళా జూనియర్ కళాశాలలో 455 మందికి 246 మంది (54.07) ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం...ఆనందపురంలో ఎనిమిది మందికి ఇద్దరు (25 శాతం), ఇస్లాంపేటలో 37 మందికి 13 మంది (33 శాతం), మల్కాపురంలో 27 మందికి పది మంది (37.04 శాతం), కృష్ణా జూనియర్ కళాశాలలో 377కి 155 మంది (41.11 శాతం), పెందుర్తిలో 163 మందికి 73 మంది (44.79 శాతం), మధురవాడలో 64 మందికి 32 మంది (50 శాతం), భీమిలిలో 109 మందికి 65 మంది (59.3 శాతం), అగనంపూడిలో 87 మందికి 59 మంది (68 శాతం), మహిళా జూనియర్ కళాశాలలో 388 మందికి 278 మంది (71.65 శాతం) మంది పాసయ్యారు.ఒకేషనల్‌లో...ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒకేషనల్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం 951 మందికి 665 మంది (69.9 శాతం), ద్వితీయ సంవత్సరం 918 మందికి 745 మంది (81.15 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీఎస్ కృష్ణా ఒకేషనల్ కళాశాలలో ప్రథమ ఏడాది 296 మందికి 167 మంది (56.4శాతం), ద్వితీయ ఏడాది 305 మందికి 217 మంది (71.15 శాతం) ఉత్తీర్ణత సాధించారు

.'హైస్కూల్ ప్లస్' తీరు మారలేదుజిల్లాలోని ఆరు ఉన్నత పాఠశాలల్లో (హైస్కూలు ప్లస్) ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే తొలి నుంచి హైస్కూలు ప్లస్‌లు ఫలితాల సాధనలో విఫలమవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం 167 మందికి 25 మంది (14.97 శాతం), ద్వితీయ సంవత్సరం 111 మందికి 22 మంది (19.81 శాతం) ఉత్తీర్ణత సాధించారు.గిరిజన సంక్షేమ శాఖ కళాశాల విద్యార్థులు ప్రతిభకొమ్మాదిలో గల గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారు. ప్రథమ ఏడాది 79 మందికి 78 మంది (98.73 శాతం), ద్వితీయ ఏడాది 81 మందికి 78 మంది (96.29 శాతం) మంది పాసయ్యారు. జిల్లాలో మూడు సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం 155 మందికి 110మంది (70.96 శాతం), ద్వితీయ సంవత్సరం 173 మందికి 135 మంది (78.03 శాతం), సింహాయలం బీసీ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ ఏడాది 92కి 81 మంది (88.04 శాతం), ద్వితీయ ఏడాది 79కి 74 మంది (93.67శాతం), నగరంలో ఉన్న ఏకైక ఎయిడెడ్ కళాశాలలో ప్రథమ ఏడాది 294కి 202 మంది (68.7శాతం), ద్వితీయ ఏడాది 250కి 180 మంది (72శాతం) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని మూడు కేజీబీవీల్లో ప్రథమ ఏడాది 94 మందికి 60 మంది (63.82 శాతం), ద్వితీయ ఏడాదిలో 90కి 53 మంది (58.88 శాతం) ఉత్తీర్ణులయ్యారు.

# రుషికొండలో అక్రమ నిర్మాణాలు

**విశాఖపట్నం,-నవభూమి** :రుషికొండలో ప్రభుత్వ భూములను ఆక్రమించి పలువురు వాణిజ్య సముదాయాలు నిర్మించారు. అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మరికొందరు సీఆర్‌జెడ్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. వీటిపై స్థానికులు ఫిర్యాదు చేస్తే జీవీఎంసీ అధికారులు గత ఏడాది మే నెలలో నోటీసులు జారీచేసి చేతులు దులుపుకున్నారు. దాంతో ఫిర్యాదీలు నేరుగా హైకోర్టును ఆశ్రయించారు. ఫిర్యాదును స్వీకరించిన హైకోర్టు...ఆక్రమణదారులపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని ఈ నెల 11న జీవీఎంసీకి నోటీసులు జారీ చేసింది.అధికారుల ఉదాసీన వైఖరి వల్ల బీచ్‌రోడ్డులో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. రుషికొండ ప్రధాన రహదారి పక్కన జిరాయితీ భూమి కలిగిన కొందరు...వెనుక గల ప్రభుత్వ భూమి (బీచ్)ని ఆక్రమించి అదనపు నిర్మాణాలు చేపట్టారు. వాటికి జీవీఎంసీ అనుమతులు లేవు. ఈ రహదారి ప్రస్తుతం 40 మీటర్ల వెడల్పున ఉంది. వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌లో 60 మీటర్లకు విస్తరించాలని మూడేళ్ల క్రితమే నిర్ణయించారు. అలాగే అటు,ఇటు మరో 10 మీటర్ల చొప్పున గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయాల్సి ఉంది. దాని ప్రకారం రహదారిని అభివృద్ధి చేస్తే ఇప్పుడు అక్కడ నిర్వహిస్తున్న వాణిజ్య సముదాయాలు ఏవీ మిగలవు.అనధికార నిర్మాణాలు వాణిజ్య సముదాయం నిర్మించాలంటే తప్పనిసరిగా జీవీఎంసీ నుంచి ప్లాన్ అప్రూవల్ తీసుకోవాలి. అలా ప్లాన్ కోసం దరఖాస్తు చేస్తే...అది మాస్టర్ ప్లాన్ రహదారి కాబట్టి అనుమతులు ఇవ్వరు.

విస్తరణలో పోయే స్థలానికి టీడీఆర్ మాత్రమే వస్తుందని, నిర్మాణం చేయకూడదని చెబుతారు. ఈ విషయం తెలిసే అక్కడ ప్రైవేటు (జిరాయితీ) భూమి ఉన్నవారు ఎవరూ ప్లాన్‌కు దరఖాస్తు చేయకుండా అక్రమంగా కట్టేస్తున్నారు. పనిలో పనిగా వెనుక సీఆర్‌జెడ్‌లోని ప్రభుత్వ భూమి కలిపేసుకుంటున్నారు. ఫిర్యాదు వచ్చిన తరువాత కనీసం వాటిపై చర్యలు చేపట్టాల్సిన యంత్రాంగం మిన్నకుండిపోయింది. దీని వెనుక భారీగా నగదు చేతులు మారిందని, ఎనిమిదో వార్డు జీవీఎంసీ సిబ్బందికి లబ్ధి చేకూరిందని ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలె గీతం యూనివర్సిటీని ఆనుకొని కూడా ఇలాగే వాణిజ్య సముదాయం నిర్మించారు. ఎవరూ అనుమతులు తీసుకోవడం లేదు. వీటిని జీవీఎంసీ పట్టించుకోవడం లేదు. అసలు ప్లానింగ్ అధికారులు ఏమి చేస్తున్నారో తెలియడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

# చిత్ర పరిశ్రమ విశాఖ వచ్చేలా కృషి

**విశాఖపట్నం,నవభూమి** :హైదరాబాద్‌లో ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమ విశాఖపట్నం తరలి వచ్చేలా ప్రయత్నిస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి బీచ్‌రోడ్డులోని తిమ్మాపురంలో గల వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌ను ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. అక్కడ విలేకరులతో మాట్లాడుతూ, విశాఖలో చిత్ర పరిశ్రమకు సంబంధించి వివిధ వర్గాలకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో పదకొండేళ్ల క్రితం తిమ్మాపురంలో ఈ క్లబ్ (కల్చరల్ సెంటర్) ఏర్పాటు చేశామన్నారు. అయితే వైసీపీ హయాంలో రాజకీయ పునరావాస కేంద్రంగా క్లబ్ మారిపోయిందని, కమిటీ సభ్యులు, వారి వారసులు కూడా అదే పదవుల్లో కొనసాగేలా నిబంధనలు మార్చేశారని ఆరోపించారు. వాటన్నింటినీ సవరించి మధ్య తరగతికి సైతం క్లబ్ అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. విశాఖలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం గతంలో రామానాయుడు స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వం భూమి కేటాయించిందన్నారు. ఇప్పుడు అల్లు అరవింద్ వంటి నిర్మాతలు ఇక్కడ స్టూడియోల ఏర్పాటుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, ఈ క్లబ్‌ను ఉన్నత స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలు, గ్రూపులకు తావు లేకుండా చేస్తామని చెప్పారు.ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలుజిల్లాకు 406 యూనిట్లు మంజూరురూ.16.88 కోట్లు కేటాయింపురూ.6.68 కోట్లు సబ్సిడీ14 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశంజిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో 2025-25 ఆర్థిక సంవత్సరానికిగాను ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి మే పదో తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 50 ఏళ్లలోపు ఉండాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. జిల్లాలో 406 యూనిట్లకు రూ.16.88 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ.6.68 కోట్లు సబ్సిడీగా, రూ.9.35 కోట్లు బ్యాంకు రుణంగా, రూ.0.84 కోట్లు లబ్ధిదారుల వాటాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు వెల్లడించారు. కనిష్ఠంగా రూ.లక్ష నుంచి గరిష్ఠంగా రూ.4 లక్షల వరకూ సబ్సిడీ (ఐఎస్‌బీ సెక్టార్, ట్రాన్స్‌పోర్ట్, అగ్రి కల్చర్ సెక్టార్) ఉంటుందన్నారు.ఇవీ యూనిట్లు..ఫ్లవర్ బొకే మేకింగ్ అండ్ డెకరేషన్, వర్మీ కంపోస్ట్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ అండ్ ఐటీ సర్వీసెస్, ఎల్ఈడీ బల్బులు అండ్ ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్ అండ్ ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్ రీఫిల్ అండ్ ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్ అండ్ అప్ సైక్లింగ్ బిజినెస్, మొబైల్ రిపేరింగ్ అండ్ ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్, డిటర్జెంట్ మేకింగ్స్, ఫిష్ ఫార్మింగ్ (అగ్రి కల్చర్), అడ్వంచర్ టూరిజం.

## పెద్దకడబూరు మండలంలో ఘనంగా మట్టల ఆదివారం

### హొసన్న జయం హొసన్నా జయం హొసన్న జయం

**పెద్దకడబూరు ఏప్రిల్ 13 (నవభూమి)** :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక క్రైస్తవులు'మట్టల ఆదివారం'ఘనంగా నిర్వహించారు.గ్రామ పుర వీధుల్లో ఈత మట్టలతో హొసన్న జయం హొసన్న జయం హొసన్న జయం అంటూ ఊ రేగింపు నిర్వహించారు.ముందుగా సీఎస్ఐ,ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సీఎస్ఐ పాస్టర్ మనోహర్ బాబు,సంఘ పెద్దల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మట్టల ఆదివారం విశిష్టతను ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆర్ఎన్ఆర్ ప్రభంజనం

**నెల్లూరు,ఏప్రిల్ 13,జ (నవభూమి)**: ఊహించిన విధంగానే ఆర్ఎన్ఆర్ నెల్లూరు కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.ఆర్ఎన్ఆర్ కాలేజ్ దగ్గర బాణ సంచా కాల్చి.. విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎన్ఆర్ చైర్మన్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో అతి పెద్ద విజయం సాధించిన ఆర్ఎన్ఆర్ విద్యార్థులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆర్ఎన్ఆర్ విద్యార్థులు ప్రబంజనం సృష్టించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆర్ఎన్ఆర్ సీనియర్ విద్యార్థులలో 134 మంది 1000 మార్కులకు 900 ప్లస్ మార్కులు సాధించారని,జూనియర్ విద్యార్థులలో 81 మంది 470 మార్కులకు 400 ప్లే మార్కులు సాధించారన్నారు.ప్రతి విద్యార్థి విజయమే ఆర్ఎన్ఆర్ లక్ష్యం అనే నినాదాన్ని ఆర్ఎన్ఆర్ విద్యార్థులు నిరూపించారన్నారు.ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులు కాదు, 12 మంది విద్యార్థులు 1000 మార్కులకు 980ం మార్కులు సాధించారు.పవన్ సాయి గణేష్ 988,కె చందన 986,సి మనోజ్ రెడ్డి 985,డి దామిని 985, నిరంజన్ రెడ్డి 985,నంద సాయి రెడ్డి 985,హెచ్ రోహిణి 984,వెంకట రోహిత్ 984,సాయి కీర్తన 982,జి వర్షిత 981,డి ఐశ్వర్య 980,సాయి నిఖిల్ 980,9 మంది జూనియర్ ఎంపీసీ విద్యార్థులు 470కి 460 మార్కులు సాధించారన్నారు.బి హాసిని 465,ఎం స్వప్న 465,ఎస్ పోషిత 463, ఎన్ ప్రశాంత్ 463,బి హారిక 463,బిఎంఎల్ లిఖిత 462,జి డిల్లీశ్వరి 462,జివిడి లోకేష్ 461,ఎస్ కె కరీష్మ 460,నలుగురు బైపిసి విద్యార్థులు 440 మార్కులకు 430 మార్కులు సాధించారు.ఆర్ వర్షిత శ్రీ 433, ఎంఎస్ ఉస్మాన్ 432,ఎ నవ్య - 431, ఎ తనుష 430..ఈ విజయానికి కారణమైన అధ్యాపకులు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.వారి కృషి లేకుండా ఇది సాధ్యం అయ్యేది కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ఆర్ అధ్యపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## బైచిగిరి నుండి పెద్దకడబూరు వరకు రోడ్డుకు మరమ్మతులు చేయాలి

### త్వరలో రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

### పనులు ప్రారంభించక పోతే రోడ్డుపై బయట ఇస్తాం

**పెద్దకడబూరు ఏప్రిల్ 13 (నవభూమి)** :ఆదోని మండలంలో బైచిగిరి క్రాస్ నుంచి కపటి మీదుగా పెద్దకడబూరు గ్రామం వరకు గుంతలతో ప్రమాదకరంగా మారిన ఆర్ అండ్ బి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో కపటిలో ఆ గ్రామ ప్రజలు నిరసన చేపట్టారు.కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రోడ్డు మరమ్మతులపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే,రోడ్డు దిగ్బంధం కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని మండల కార్యదర్శి లింగన్న హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు ఆటోడ్రైవర్లు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో నవ ధాన్యాలు సాగు

**మాడుగుల ఏప్రిల్ 13 నవభూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో ప్రకృతి వ్యవసాయంలో నవ దాన్యాల సాగుపై అవగాహన సదస్సు కల్పించారు.తొలకరిలో వర్షాలు పడే ముందు నవధాన్యాలు 30 రకాల విత్తనాలు ఎకరానికి 12 కేజీలు చొప్పున వేయించడానికి ప్రతి ఒక్కరూ 30 రకాల విత్తనాలు సేకరించి తయారీ కోసం సిద్ధం చేశారు.ఈ సందర్భంగా ఎన్ ఎఫ్ ఏ డివిజన్ ఇన్చార్జి నాగమణి ప్రకృతి వ్యవసాయం లో నవ ధాన్యాల ప్రాధాన్యత ను వివరించారు.ఈ కార్యక్రమం లో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు

**మాడుగుల ఏప్రిల్ 13 నవభూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో మాజీ మంత్రి మాడుగుల శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో మాడుగుల కు చెందిన కర్రీ సీతారాం, చల్లా రామస్వామి, జోన్నపల్లి జగదీష్ అడ్వకేట్ , పాము వెంకట కృష్ణారావు పాల సొసైటీ అధ్యక్షులు మరియు ఎం కోటపాడు శంకరం పంచాయతీల నుండి ఇతర పార్టీల నుండి సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరిని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు నందారపు సన్యాసి రావు , మాజీ సర్పంచ్ ఒమ్మలి మరియు మాడుగుల టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు గాయత్రి మోటార్స్ అధినేత అన్నే శివకృష్ణ శ్రీమతి ధనలక్ష్మి ఆధ్వర్యంలో 116 రకాల పండ్లు సమర్పణ



**దెందులూరు ఏప్రిల్ 13 నవభూమి** :రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏలూరు కు చెందిన. గ్రామ ప్రముఖులు గాయత్రి మోటార్స్ అధినేత మన్నే శివకృష్ణ శ్రీమతి ధనలక్ష్మి దంపతులు . చనుమెలు రాంబాబు శ్రీమతి పద్మావతి దంపతులు పీఠాలపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రత్నాలమ్మ తల్లికి 116 రకాల పండ్లు రకరకాల పిండి వంటలను సమర్పించారు. మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు రెండవ రోజు విగ్నేశ్వర పూజ, నవగ్రహ మండప అర్చన, కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ చైర్మన్ మన్నే శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో ఉదయం పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. రాత్రి 8 గంటలకు ఉండవల్లి కన్స్ట్రక్షన్ ఏలూరు వారిచే పుష్పయాగోత్సవాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈరోజు ఆదివారం రాత్రి డి డాన్స్ తో పాటు విశాఖపట్నం వారిచే డ్యాన్స్ హంగామా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పోలమాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**మాడుగుల ఏప్రిల్ 13 నవభూమి**:మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక రెల్లివీధి లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ అభివృద్ధి కి దాతలు 55 వేలు విరాళం గా అందజేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధి బి.రాజు మాస్టారు తెలిపారు.వారిలో బొమ్మాల మూర్తి 30 వేలు , జాగాని నానాజీ 13,000 , అంగరి అర్జున లక్ష్మీ దంపతులు 5000 , బెన్నా శివాజీ 5000 , వర్మ మాస్టారు 2000 విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా విరాళ దాతలకు కమిటీ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
సోమవారం
14,ఏప్రిల్ 2025

# మరో 30 వేల ఎకరాల భూ సమీకరణకు రంగం సిద్ధం

**అమరావతి-నవభూమి :** రాజధాని అమరావతి పునర్ నిర్మాణానికి కూటమి సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆ క్రమంలో రాజధాని భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ముందుకు వెళ్లాలని యోచిస్తోంది. ప్రస్తుతం 29 గ్రామాల్లోని 33 వేల ఎకరాల భూమిని రైతుల నుంచి రాజధాని కోసం.. ప్రభుత్వం ల్యాండింగ్ పూలింగ్ ద్వారా సేకరించింది. అయితే రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని మరో 30 వేల ఎకరాలకు పైగా భూమి సమీకరణకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమరావతి కోసం మరో 44 వేల ఎకరాల భూమి సమీకరణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. తూళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరిలో ఈ భూ సమీకరణ చేపట్టనున్నట్లు సమాచారం. అయితే రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే కేంద్రం ఓకే చెప్పింది. దీనికి తోడు రాజధాని గ్రామాలను తాకుతూ.. ఇన్నర్ రింగ్ రోడ్డు సైతం రానుంది. ఈ రెండింటికి మధ్య తాడికొండ, తూళ్లూరు, అమరావతి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రైల్వే ప్రాజెక్టులతోపాటు ఇతరు ప్రాజెక్టల కోసం ఇక్కడి భూముల కొంత భాగాన్ని ల్యాండ్ పూలింగ్ కిందకు తీసుకు రావాలని భావించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం ముందుగా తమను ఒక దారికి తీసుకు వచ్చిన తర్వాత విస్తరణకు వెళ్లితే బావుంటుందనే అభిప్రాయం రాజధాని రైతుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే రాజధానిలో సమస్యలు ఉన్నాయని.. వాటి పరిష్కారంపై దృష్టి సారించాలని వారు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర విభజనతో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశ చిత్ర పటంలో నిలిచిపోయింది. అదే సమయంలో ఏపీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్ర రాజధాని కోసం అన్వేషణ ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తం అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో రాజధాని ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఈనెల14వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించి నందున సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలురావద్దని ఆయన ఆ ప్రకటనలో తెలియజేసారు.

## నేడు ప్రజా పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల - నవభూమి :** ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఏప్రిల్ 14న సోమవారం డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి ఫిర్యాదులు అందజేసేందుకు రాదలిచిన వారు ఈ విషయాన్ని గమనించగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎంపీపీ

**సీతారామపురం, ఏప్రిల్ 13.నవభూమి :** మండలంలోని పలు గ్రామాల్లో 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనరల్ ఫండ్ నిధుల్లో సంజీవరెడ్డి నగర్ లో రూ.10 లక్షలు, బాలాయపల్లిలో రూ.10 లక్షలు, బెడుసుపల్లిలో రూ.5 లక్షలు, నాగరాజుపల్లి లో రూ.5 లక్షలు, మారంరెడ్డిపల్లి లో రూ.5 లక్షలతో సీసీ రోడ్లు, అరుగులు, తాగునీటి పథకాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్, వైఎస్ఆర్సీపీ నాయకులు పాలకొలను వెంకటరెడ్డి, బాలినేని మాబయ్య, లకిడి బ్రహ్మయ్య ,పొట్టి రామచంద్రయ్య, రేనాటి రమణయ్య ,కలివెల సతీష్ కుమార్, దాసరి శ్రీనివాసులు, రేనాటి లక్ష్మయ్య, రాకేష్, తమ్మిశెట్టి శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

**విజయనగరం నవభూమి :** సుమారు పదేళ్ల విరామం తరువాత సిటీక్లబ్ జిల్లా స్థాయి పోటీలకు ఆతిథ్యమిచ్చింది. అండర్-12, అండర్-16, 30 ప్లస్, 40 ప్లస్, 50 ప్లస్ విభాగాల్లో ఈ పోటీలను నిర్వహించారు. ఐదు విభాగాల్లో 62 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, సిటీక్లబ్ ప్రతినిధి రంగారావు దొర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల విరామం తరువాత సిటీక్లబ్‌లో టెన్నిస్ పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. సీనియర్ క్రీడాకారులు సన్యాసిరాజు, రామరావు, శంకరరావు తదితరులు మాట్లాడుతూ, రానున్న కాలంలో ఉత్తరాంధ్ర స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణకు ప్రయత్నించాలని సూచించారు. ఉత్సాహంగా తొలి రోజు పోటీలు నగరంలోని సిటీక్లబ్‌లోని రెండు క్లే కోర్టుల్లో తొలిరోజు ఉదయం, సాయంత్రం ఐదు విభాగాల్లో 18 మ్యాచ్‌లు జరిగాయి. ఆదివారం రెండో రోజు సెమిఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరయ్యారు.

## గోవుల మరణాలపై వైసీపీ అసత్య ప్రచారం

**సాలూరు,నవభూమి** టీటీడీలో గోవుల మరణాలపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. శనివారం సాలూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సింహాచలంలో గోమరణాలు ఎన్ని జరిగాయో అందరికి తెలుసని పేర్కొన్నారు. గతంలో వేంకటేశ్వరునిపై వైసీపీ నాయకులు అనేక విమర్శలు చేశారని గుర్తుచేశారు. గోశాలలో వంద ఆవులు చని పోయాయని వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని తెలిపారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవులు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగుతుందని చెప్పారు.

# తాగునీటి ఎద్దడి రానివ్వం

**మచిలీపట్నం-నవభూమి :** వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూస్తామని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర హా మీ ఇచ్చారు. శనివారం తరకటూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకును ఆయన సందర్శించారు. నీటి మట్టం, తరకటూరు, బందరు పంపుల చెరువుల్లోని నీటి నిల్వలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర రక్షిత మంచినీటి సరఫరాను పరిశీలించా రు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు సరఫరా చేయాలని మునిసిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. తరకటూరు సమ్మర్ స్టోరేజీ నుంచి మచిలీప ట్నం నగరం, బందరు మండలం, పెడన, గూడూరు మండలాలకు తాగునీరు అందిస్తామన్నారు. తరకటూరు చెరువులను 450 సామర్థ్యం కల మోటార్లతో నీటిని తోడుతూ నింపే కార్యక్రమం చేపట్టామన్నారు. వారంలో నీటిని నింపే ప్రక్రియను పూర్తి చేస్తామన్నా రు. తరకటూరు సమ్మర్ స్టోరేజి సామర్థ్యం 5.1 మీటర్లు కాగా ప్రస్తుతం 4.5 మీటర్లు ఉందన్నారు. గత వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతుంటే 70 హెచ్‌పీ మోటార్లకు అదనంగా మరో 460 హెచ్ పీ మోటార్లకు ట్రాన్స్‌ఫార్మర్, ఇంజన్లను ఏర్పాటు చేశామన్నారు. మచిలీపట్నం పంపుల చెరువులో 13 అడుగుల సామర్థ్యానికి, ప్రస్తుతం 8 అడుగుల వరకు నీరు ఉందన్నారు. నీటిని నిల్వ చేసేందుకు అధికారు లు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న 70 రోజులకు మంచినీటికి ఎలాంటి కొరత లేదన్నారు. తరకటూరు నుంచి మచిలీపట్నం వరకు పైపులైన్లు లీకు కాకుండా జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి చర్యలు చేపడుతున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి కొరత లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రూ.2కోట్ల 40 లక్షలతో ఫిల్టర్‌బెడ్లకు నిధులు మంజూరు చేశామన్నారు. టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. కృష్ణానది నుంచి వాటర్ గ్రిడ్ ద్వారా బందరుకు పైపులైన్లు వేయించి ఇంటింటికీ కుళాయి వేయించి మంచినీరు సరఫరా చేస్తామని, దీనిపై సీఎంతో మాట్లాడామని తెలిపారు. మంత్రి వెంట జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ, మునిసిపల్ డీఈ రామప్రసాద్, ఏఈ రాజేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, జలవనరుల శాఖ ఏఈ హరీష్ ఉన్నారు.

# అమరావతి 2.0కు భారీ ఏర్పాట్లు

**విజయవాడ-నవభూమి :** అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే అవకాశాలు ఉండటంతో లక్ష నుంచి నాలుగు లక్షల మంది వరకు జన సమీకరణ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా టెంట్లు, గ్యాలరీలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. నాలుగు లక్షల మందికి కూర్చోవటానికి వీలుగా మూడు భారీ వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఒకవేళ సభ సాయంత్రం పూట జరిగితే ఓపెన్‌గా గ్యాలరీలు మాత్రమే ఉంచాలని చూస్తున్నారు. ముందు వరుసలో రాజధాని రైతులకు ప్రత్యేక గ్యాలరీ సిద్ధం చేస్తారు. అధికారులు, ఎంవీఐపీలు, వీవీఐపీలు, ప్రముఖులు, ప్రత్యేక ఆహ్వానితులకు వేర్వేరుగా గ్యాలరీలు ఉంటాయి. వీరందరితో పాటు వీఐపీలకు కూడా ప్రత్యేకంగా పాసులు జారీ చేయనున్నారు. ప్రధాన వేదికను భారీ ఎల్ఈడీలతో తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. సాంస్కృతిక వేదికను కూడా ఏర్పాటు చేయనున్నారు. తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా కూచిపూడి, ఇతర సంప్రదాయ నృత్యాలను ఈ వేదికపై ప్రదర్శించాలని ప్రణాళికలు రచిస్తున్నారు. అమరావతి చరిత్ర గురించి ప్రధాని నరేంద్రమోదీకి చాటిచెప్పేలా ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో అమరావతి బౌద్ధ స్థూపాలు, ఆరామాలు, ఇతర శిల్పాలు వంటివి ప్రదర్శించనున్నారు. రాజధానిలో నిర్మించే ఐకానిక్ భవనాలకు సంబంధించిన త్రీడీ ప్రింట్స్‌ను ప్రదర్శించాలని నిర్ణయించారు. 40 అంతస్థులతో కూడుకున్న సచివాలయ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఎన్‌జీవో, గవర్నమెంట్ టైప్-1, 2 - ఆహుతులకు రుచికరమైన తెలుగు వంటకాలను అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్యాలరీల్లో కూర్చున్న చోటకే ప్యాకింగ్‌ల ద్వారా అందించేలా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. సంప్రదాయ శాకాహార వంటలు, పిండివంటలకే పెద్దపీట వేస్తారు. అతిథుల కోసం నాలుగు హెలీప్యాడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిలో రెండు మాత్రం మోదీ, భద్రతా సిబ్బందికి కేటాయించనున్నారు. మిగిలిన రెండింటినీ కేంద్ర మంత్రుల కోసం వినియోగించనున్నారు. శంకుస్థాపన ప్రాంతానికి కళ తీసుకొచ్చేందుకు వీలుగా సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో భారీ ఎత్తున ఎయిర్ బెలూన్స్ ఎగుర వేయాలని నిర్ణయించారు. శంకుస్థాపనకు తరలివచ్చే ప్రజల కోసం పెద్ద ఎత్తున ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులను సిద్ధం చేయాలని సీఆర్‌డీఏ అధికారులు నిర్ణయించారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చే అవకాశం ఉన్నందున 1,500కు పైగా ఆర్టీసీ బస్సులు, మరో 700 ప్రైవేట్ బస్సులు సిద్ధం చేయాలని చూస్తున్నారు. కాగా, కేంద్రం నుంచి వచ్చే షెడ్యూల్ కోసం సీఆర్‌డీఏ అధికారులు ఎదురుచూస్తున్నారు. ఈనెల 24-26 తేదీల మధ్య అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసే అవకాశముంది.

# యూజీడీ నిర్వహణపై మహా నిర్లక్ష్యం

**విశాఖపట్నం-నవభూమి :** జీవీఎంసీలోని భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదు. అదేవిధంగా కిందిస్థాయి అధికారులు, సిబ్బంది సమస్యలను పైకి తెలియజేయడం లేదు. దీంతో నెలల తరబడి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. బీచ్‌రోడ్డులోని పాండురంగాపురం వద్ద ఉన్న యూజీడీ పంప్‌హౌస్ మూడు నెలలుగా పనిచేయకపోవడంతో యూజీడీ వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అయితే ఆ విషయం ఇప్పటివరకూ ఉన్నతాధికారులకు తెలియకపోవడం ఆశ్చర్యకరం. నగరంలో యూజీడీ నిర్వహణ పనులకు ప్రత్యేకంగా ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్‌తోపాటు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌లవారీగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు. వీరంతా యూజీడీ నెట్‌వర్క్ పైప్‌లైన్ ద్వారా వ్యర్థాలు సక్రమంగా ఎస్‌టీపీలకు, పంప్‌హౌస్‌లకు ప్రవహించేలా చూడాల్సి ఉంటుంది. ఎక్కడైనా యూజీడీ బ్లాక్ అయి మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగి రోడ్లుపైకి వస్తే, సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరించాలి. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, అధికారుల నుంచి ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందాలి. అలాగే ఏఈ నుంచి ఎస్ఈ స్థాయి అధికారులు తరచూ యూజీడీ పనితీరును క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుంది. అయితే యూజీడీ నిర్వహణ విభాగంలో కొంతమంది ఉన్నతాధికారులకు, కిందిస్థాయిలో అధికారులకు మధ్య ఎందుచేతనో సమన్వయం ఉండడం లేదు. అసలు పంప్‌హౌస్‌లు, ఎస్‌టీపీలు ఎలా పనిచేస్తున్నాయనే దానిని అధికారులు గాలికి వదిలేశారు. నిర్వహణ పేరుతో ఏదైనా పని ప్రతిపాదిస్తే దానికి అంచనాలు రూపొందించడం, కాంట్రాక్టర్‌తో పని చేయించడం, తర్వాత బిల్లు చెల్లింపు జరిగేలా చూడడానికి పరిమితం అవుతున్నారు తప్పితే యూజీడీ నెట్‌వర్క్ పనితీరు గురించి పట్టించుకోవడం లేదని సిబ్బందే ఆరోపిస్తున్నారు. పాండురంగాపురం వద్ద ఉన్న పంప్‌హౌస్‌లో మోటార్లు మూడు నెలలుగా పనిచేయకపోవడంతో పైప్‌లైన్ ద్వారా వచ్చే వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. అలాగే శాంతిపురం, అప్పుఘర్ పంప్ హౌస్‌లలో కూడా తరచూ అదేపని పనిచేస్తున్నారు. సమస్యను పరిష్కరించకుండా మోటార్ల మరమ్మతుల పేరిట నిధులు మాత్రం బొక్కేస్తున్నారు. పాండురంగాపురంలో పంప్‌హౌస్ పనిచేయకపోవడంతో సముద్రంలోకి మానవ మల,మూత్రాలను వదిలేస్తున్నారని ఈనెల పదో తేదీన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై యూజీడీ నిర్వహణ పనులుచూసే ఏఈ విల్సన్ వివరణ ఇస్తూ, పాండురంగాపురం నుంచి బీచ్‌రోడ్డుకు వెళ్లే పైప్‌లైన్ మరమ్మతుకు గురైందని, అందుకే మోటార్లు ఆపామని వివరించారు. పైప్‌లైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని, పరిపాలనా ఆమోదం రాగానే సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. యూజీడీ ఈఈ సుధాకర్ వివరణ ఇస్తూ, పైప్‌లైన్ పాడైపోవడమే కాకుండా మోటార్లు పనిచేయడం లేదని దీనికోసం ఇప్పటికే అంచనాలు తయారుచేసి కౌన్సిల్ ఆమోదం తీసుకున్నామని, టెక్నికల్ పర్మిషన్ కోసం ఎదురుచూస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇంకా ప్రతిపాదనలు తయారుచేస్తామని ఏఈ చెబుతుంటే... ఈఈ మాత్రం ఎప్పుడో కౌన్సిల్ ఆమోదం పొందామని చెబుతున్నారు. ఏది వాస్తవమో అనేది అర్థం కావడం లేదు. మరొక ఇంజనీరింగ్ అధికారి స్పందిస్తూ వారిద్దరూ చెప్పిన దాంట్లో వాస్తవం లేదని, బీచ్‌రోడ్డులోని యూజీడీ పంప్‌హౌస్‌లను స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద అప్పగించేశామని, ఆ ప్రాజెక్టు ఈఈ ఆ పనులను చూస్తున్నారని అంటున్నారు. దీంతో యూజీడీ విభాగంలో ఏం జరుగుతుందనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి సర్వే

**పాచిపెంట-నవభూమి :** మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక యాప్ ద్వారా ఎన్యుమరేటర్ల ద్వారా సర్వే చేపట్టినట్లు సెర్ప్ రాష్ట్ర అదనపు సీఈవో కె.శ్రీరాములునాయుడు తెలిపారు. శనివారం మండలంలోని అమ్మవలసలో ఎన్యుమరేటర్లు గంగమ్మ గ్రామ సం ఘం పరిధిలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్రంలో 1.50 లక్షల ఎన్యుమరేట్లను నియమించి సర్వే నిర వ్హిస్తున్నా రని చెప్పారు. వార్షిక అప్పులు, జీవనోపాధి, ప్రణాళికలపై యాప్ ద్వారా సర్వే చేస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు గ్రూపుగా ఏర్పడి ఆదా యం వచ్చే యాక్టివిటి నిర్వహిస్తే అధిక ఆదాయం వస్తుందని, ఆ విధంగా ఆలోచించాలని కోరారు. ప్రస్తుతం స్త్రీనిధి పథకంలో తీసుకున్న రుణాలకు 0.90 శాతం వడ్డీ పడగా, ఆ వడ్డీని 0.70 శాతానికి తగ్గించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కార్య క్రమంలో మన్యం జిల్లా డీఆర్‌డీఏ పీడీ సుధారా ణి, ఇన్‌చార్జి ఏసీ శివుడునాయుడు, రామకృష్ణ, కె.భాస్కరరావు పాల్గొన్నారు. ఎన్యుమరేటర్లతో సర్వే మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి చెం దాలని సెర్ప్ రాష్ట్ర అదనపు సీఈవో కె.శ్రీరాములునాయుడు పిలుపునిచ్చా రు. శనివారం మండలంలోని చెముడులో సెర్ప్ ఆధ్వర్యంలో జరు గుతున్న సర్వేనుపరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వార్షిక అప్పులు, జీవనోపాధి ప్రణాళికపై ప్రత్యేక యాప్ రూపొందించి రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేల మంది ఎన్యుమరేటర్లను ఏర్పాటు చేసి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే కుటుంబాలు ప్రశాంత వాతావ రణంలో జీవనం సాగిస్తాయన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఏసీ శివున్నాయుడు పాల్గొన్నారు. సర్వే వేగవంతంగా పూర్తి చేయాలి ద్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు రుణ ప్రణాళిక సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సెర్ప్ రాష్ట్ర అదనపు సీఈవో రెడ్డి శ్రీరామనాయుడు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం సీతానగరం మండలం చిన్నరాయుడుపేటలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ద్వాక్రా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వ హించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థికగా అభివృద్ధి చెందాలని కోరారు.

## సెకండియర్‌లో 86 శాతం, ఫస్టియర్‌లో 71 శాతం మంది పాస్

**ఏలూరు-నవభూమి :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లా విద్యార్థులు సరికొత్త రికార్డును నమోదు చేశా రు. దశాబ్దకాలంలో అందుకోలేని ఉత్తీర్ణతను సైన్స్, ఆర్ట్స్ గ్రూపుల బాలబాలికలు సాధించి చరిత్రను సృష్టించారు. ఫలితాల్లో రాష్ట్ర సగటు కంటే అదనపు ఉత్తీర్ణతను అందుకున్న ఏలూరు జిల్లా విద్యార్థులు గతేడాది సాధించిన పాస్ పర్సంటేజీకి మించి 10.70శాతం అధిక ఉత్తీ ర్ణతతో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మొత్తం 86 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాకు రాష్ట్రస్థాయిలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 10వ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 9వ స్థానం లభించాయి. గతేడాది కొత్తగా కొలువుతీరిన ప్రభుత్వం ఇంటర్మీడి యట్ విద్యపై విద్యాసంవత్సరం ప్రారం భం నుంచే ప్రత్యేక కార్యక్రమాలతో కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయడం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని ఇంటర్‌బోర్డు ఆర్ఐవో యోహాన్, డీవీఈవో ప్రభాకరరావు విశ్లేషించారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల రెగ్యులర్ విద్యార్థులు జనరల్, ఒకేషనల్ విభాగాల్లో మొత్తం 30,671 మంది దరఖాస్తు చేసుకోగా, పరీక్షలు రాసిన వారిలో 23,524 మంది (77శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ప్రథమ సంవత్సరం జనరల్ విభాగం బాల బాలికలు 15,288 మందికి 10,842 మంది (71శాతం) పాస్‌కాగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 12,086 మందికి 10,376 మంది (86శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ విభా గంలో ప్రథమ సంవత్సరం పరీక్షలకు 1,880 మంది హాజరుకాగా 1,250 మంది (66 శాతం), ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,417 మందికి 1,191 మంది (84శాతం) పాస్ అయ్యా రు. మొత్తం మీద పరీక్షలు రాసిన 13,085 మంది బాలురలో 9,240 మంది(71శాతం), 17,586 మంది బాలికల్లో 14,419 మంది (82 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వం ఇంట ర్ ఫలితాలను ఈ ఏడాది వాట్సాప్ నుంచే తెలుసుకునే వెసులుబాటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు నిమిషాల వ్యవధిలోనే వేగంగా తమ మార్కులను తెలుసుకునే అవకాశం లభించింది.

## హాజరుంటేనే జీతాలు

**ఏలూరు-నవభూమి:** గ్రామ, వార్డు, సచివాల యాల ఉద్యోగులు కొందరిలో నిర్లక్ష్య ధోరణి ఇంకా పోవడం లేదు. సచివాలయ ఉద్యోగులంతా హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్ సిస్టం పోర్టల్ యాప్‌లో లాగిన్ అయ్యి తప్పక ఇన్‌వార్డు, అవుట్ వార్డు హాజరును మార్కింగ్ చేయాలని పదే పదే ప్రభుత్వం ఆదేశిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. కుంటి సాకులు చెబుతూ హాజరు వేయకుండా జీతాలు డ్రా చేస్తున్నారు. దీనివల్ల సర్వీసు డెలివరీ, ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించడంలో ఇబ్బందులు తలెత్తుతుండ డంతో ఇక నుంచి ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయాల వ్యవస్థ ఏర్పాటైన తర్వాత 2021లో ఫిబ్రవరి 4న రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఉద్యోగి తప్పకుండా బయోమెట్రిక్ అటెండెన్స్ రోజుకు రెండుసార్లు వేయాలని ఆదేశించిం ది. ఆ తరువాత ప్రభుత్వం హెచ్ఆర్ఎంఎస్ యాప్‌ను తీసుకుని వచ్చింది. ఇది జియో కో%-%ఆర్డినేట్స్ ఆధారంగా అటెండెన్స్‌ను మార్కింగ్ చేస్తుంది. ఉద్యోగి సంబంధిత సచివాలయానికి 300 మీటర్లలోపు ఉంటే అటెండెన్స్ మార్కింగ్ అవుతుంది. జాబ్‌కార్డు ప్రకారం ఇన్ వార్డు, అవుట్ వార్డు టైమింగ్స్ ఉన్నాయి. అయినప్పటికీ ఏలూరు జిల్లాలోని పలుచోట్ల కొందరు నిర్లక్ష్య ధోరణితో ఉంటూ సమయానికి వచ్చి అటెండెన్స్‌ను మార్కింగ్ చేయకుండా ఆలస్యంగా వస్తున్నారు. కొంద రైతే తీరిగ్గా మధ్యాహ్నం వచ్చి ఇన్‌వార్డు, అవుట్ వార్డు ఒకేసారి మార్కింగ్ చేస్తున్నారు. అదేమంటే తాము ఫీల్డులో ఉన్నామని, ఫలానా అధికారి పని చెప్పారని, పింఛన్ల పంపిణీ ఆలస్యమైందని కారణాలు చెబుతున్నారు.

## బీసీలకు ప్రాధాన్యం

**ఆగిరిపల్లి-నవభూమి :** 'బీసీలే టీడీపీకి వెన్నెముక.. వారికే అధిక ప్రాధాన్యం. ఇతర వర్గాలనూ అదే తరహాలో పీ-4 విధానం లో పైకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తా. నేను ఓట్ల కోసం మీ దగ్గరకు రాలేదు. చరిత్రలో శాశ్వతంగా మంచి చేశానన్న పేరు కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్నా. ఇందులో పారిశ్రామిక వేత్తలను భాగస్వామ్యం చేయడమే నా లక్ష్యం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలో శుక్రవారం ఆయన పర్యటించి, పీ%-%4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మార్కెట్‌యార్డ